

కరీంనగర్‌లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో విధులకు హాజరైన సిబ్బంది



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సిబ్బంది కేటాయింపు, ఎన్నికల సామగ్రి పంపిణీ గురించి అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

- పూర్తయిన సామగ్రి పంపిణీ ప్రక్రియ
- కేంద్రాలకు తరలి వెళ్లిన అధికారులు, సిబ్బంది
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో, హుజూరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించి, సామగ్రితో పాటు వాహనాల్లో తరలించారు. ఈ క్రమంలో మొదట కేటాయించిన సిబ్బందికి సెక్టోరల్ అధికారులు, పీవో, ఏపీవో, ఓపీవోతో పాటు రూట్ ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. వీరి కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

**-కమాన్‌చౌరస్తా, నవంబర్ 29**



కరీంనగర్ కేడీసీసీబీలో అలంకరించిన మోడల్ పోలింగ్ కేంద్రం



హుజూరాబాద్ టౌన్: డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో విధులకు హాజరైన సిబ్బంది



కరీంనగర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బంది




అరెపల్లిలో ముస్తాబు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రం




కరీంనగర్‌లోని కేడీసీసీబీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దిన అధికారులు



హుజూరాబాద్ టౌన్: డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సామగ్రి సరి చూసుకుంటున్న సిబ్బంది



ఆరెపల్లి పోలింగ్ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎద్దుల బండి



పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు




హెల్ప్ డెస్క్ వద్ద వివరాలు నమోదు చేసుకుంటున్న సిబ్బంది



పోలింగ్ సామగ్రిని కేంద్రాలకు తరలిస్తున్న సిబ్బంది